క్లుప్తంగా

వెన్నుపోటు చంద్రబాబు నైజం


మాట్లాడుతున్న గోవిందరావు

ఆమదాలవలస: మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు ఆరోపించారు. ఆమదాలవలసలోని తన కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వానిది అవినీతి, అరాచక పాలన అని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రశ్నిస్తూ వెన్నుపోటు దినం కార్యక్రమంతో చంద్రబాబు, కూటమి నాయకుల కళ్లు తెరిపిస్తామన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాలకూ అన్యాయమే జరిగిందన్నారు. ప్రజలకు చేస్తున్న మోసాలపై ప్రశ్నించేందుకు ఆమదాలవలస నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఆలయ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం


పూజల్లో పాల్గొన్న దంపతులు

నరసన్నపేట: మండలంలోని రెడ్డికిపేట సమీపంలో పునర్ నిర్మించిన హలహలేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం తిరువీధి చేపట్టారు. ఎంపీపీ ఆరంగి మురళి దంపతులతోపాటు పలువురు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా


నిఖిలప్రియ

ఆమదాలవలస: మండలంలోని అక్కులపేట గ్రామానికి చెందిన బెండి నిఖిలప్రియ తైక్వాండో పోటీల్లో సత్తా చాటింది. ఒడిశా రాష్ట్రం కటక్‌లో జరిగిన 9వ జాతీయ తైక్వాండో పోటీల్లో అండర్–14 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. తల్లిదండ్రులు మన్మధరావు, సుహాషిణి ప్రభుత్వ ఉపాధ్యాయులు. నిఖిల ప్రియకు అక్కులపేట, శ్రీనివాసాచార్యులపేట సర్పంచ్‌లు బొడ్డేపల్లి వసుమతి, గౌరీపతి, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, ఆయా గ్రామస్తులు సోమవారం అభినందనలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన


నవధాన్యాల పంట సాగును పరిశీలిస్తున్న యూనిట్ ఇన్‌చార్జి లలిత, తదితరులు

ఎల్.ఎన్.పేట: భూసారం పెంచేందుకు రైతులు తగిన చర్యలు చేపట్టాలని ప్రకృతి వ్యవసాయం ఎల్.ఎన్.పేట మండలం యూనిట్ ఇన్‌చార్జి బి.లలిత అన్నారు. జిల్లా డీపీఎం పి.సత్యనారాయణ సూచనల మేరకు మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయం, భూసారం పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కలిగించారు. గ్రామానికి చెందిన కొందరు రైతులు భూసారం పెంచేందుకు నవధాన్యాలతో చేపట్టిన సాగును పరిశీలించారు. పంట ఆశాజనకంగా ఉందని, పొలంలో కలియదున్నటం వల్ల భూసారం పెరుగుతందన్నారు. ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

గోతుల పూడ్చివేత


ఏబీ రోడ్డులో గోతులు పూడ్చుతున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: మండలంలోని బొర్రంపేట గ్రామం వద్ద అలికాం–బత్తిలి (ఏబీ) రోడ్డులో చెరువును తలపించేలా గోతులు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటోలతో వెళ్లేవారు గోతుల వద్ద తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ జె.ఈశ్వరమ్మ సోమవారం స్థానిక వీఆర్వో అప్పారావుతోపాటు గ్రామ పెద్దలతో మాట్లాడారు. గోతులు కప్పాలని వారికి సూచించారు. స్పందించిన గ్రామ పెద్దలు మిక్సింగ్ మెటల్‌తో గోతులు కప్పించే పనులు చేపట్టారు. గోతులు కప్పడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెప్పిన వెంటనే గోతులు కప్పేందుకు ముందుకు వచ్చిన గ్రామ పెద్దలను తహసీల్దార్ అభినందించారు.

మహిళా సాధికారత.. ఎక్కడ బాబూ?

- సూపర్ సిక్స్ పేరుతో మహిళలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం
- ఏడాది పాలన పూర్తయినా సంక్షేమ పథకాలు అమలు చేయని వైనం
- ఆర్థికంగా బలహీనపడిన అతివలు





ఎల్.ఎన్.పేట: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మహిళలను అన్ని రకాలుగా మోసం చేసింది. ఎన్నికల ముందు మహిళలను మహరాణులు చేస్తామని, ఆర్థికంగా నిలదొక్కుకునేలా మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుంది. ఏడాది పాలన పూర్తి అవుతున్నా పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని మహిళలు నిలదీస్తున్నారు. ఎన్నికల ముందు ఇస్తామన్న సూపర్ సిక్స్ పథకాలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు తల్లికి వందనం, ఉచిత బస్ ప్రయాణం, 19 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు నెలకు రూ.1,500 ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లని చెప్పిన చంద్రబాబు అధికారం చేపట్టి ఏడాది పాలన పూర్తవుతున్నా.. ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న పాలనే మేలు..

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేసుకుంటున్నారు. ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి పథకాలు అందించారని చెబుతున్నారు. మహిళల పేరుతో సంక్షేమ పథకాలు ఇచ్చారని, పరిపాలనలో మహిళలకు అధిక భాగస్వామ్యం కల్పించారని చెబుతున్నారు. జగనన్న పాలనను గుర్తు చేసుకుంటున్నారు.


జగనన్న పోస్టర్‌కు క్షీరాభిషేకం చేస్తున్న పథకాలు పొందిన మహిళలు (ఫైల్)

పాతపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ హయాంలో పథకాల ద్వారా లబ్ధిపొందిన మహిళల వివరాలు		
పథకం	లబ్ధిదారులు	లబ్ధిపొందిన మొత్తం
ఆసరా	35,960	రూ.91.85 కోట్లు
అమ్మ ఒడి	26,936	రూ.394.41 కోట్లు
వైఎస్సార్ చేయూత	22,603	రూ.139.13 కోట్లు
కల్యాణమస్తు	220	రూ.3.10 కోట్లు
సున్నా వడ్డీ	54,979	రూ.13.19 కోట్లు
ఇళ్ల స్థలాలు	3,814	రూ.123.87 కోట్లు
నరసన్నపేట నియోజకవర్గంలో..		
పథకం	లబ్ధిదారులు	లబ్ధిపొందిన మొత్తం
ఆసరా	52,333	రూ.132.68 కోట్లు
అమ్మ ఒడి	23,924	రూ.110.93 కోట్లు
వైఎస్సార్ చేయూత	23,634	రూ.111.53 కోట్లు
కల్యాణమస్తు	144	రూ.75.27 లక్షలు
సున్నా వడ్డీ	54,394	రూ.7.43 కోట్లు
ఇళ్ల స్థలాలు	6,074	రూ.217.44 కోట్లు

ఒక్క పథకమూ రాలేదు



ఎన్నికలు జరిగి ఏడాది అవుతుంది. ఈ ప్రభుత్వం నుంచి ఒక్క పథకమూ రాలేదు. జగనన్న ఉన్నప్పుడు ఏదో ఒక పథకం పేరుతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమయ్యేవి. ఆ డబ్బులతో ఆదాయం వచ్చేలా గొర్రెలు, మేకలు కొనుగోలు చేసుకుని పెంచుకునేవారం.

– సవర గంగమ్మ, గిరిజన మహిళ, మురగడలోవ, ఎల్.ఎన్.పేట

ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడు?



చంద్రబాబు ఎన్నికల ముందు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. గెలిచిన ఏడాది అవుతున్నా ఉచిత బస్సు ప్రయాణం మాట లేకుండా పోయింది. దసరాకి, దీపావళికి, సంక్రాంతికి, ఉగాదికి, ఆగస్టు 15కి ఉచిత బస్సు ప్రయాణం అని ఊరిస్తునే ఉన్నారు తప్ప ప్రయాణం కోసం ప్రకటన లేదు.

– చింతాడ కృష్ణవేణి, గృహిణి, తురకపేట, ఎల్.ఎన్.పేట

జగనన్న ఎంతో మేలు చేశారు



వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిచిన తరువాత గిరిజన మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా పోడు పంటలు పండించుకునే పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. పోడు పంటల సాగుకు పెట్టుబడి సాయంగా బ్యాంకు రుణాలు ఇచ్చారు. రైతు భరోసా పథకం ద్వారా డబ్బులు ఇచ్చారు.

– సవర కృష్ణకుమారి, గిరిజన మహిళ, మురగడలోవ, ఎల్.ఎన్.పేట

మహిళలకు తీవ్రమైన మోసం



కూటమి నాయకులు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదు. మహిళలకు తీవ్రమైన మోసం చేశారు. ఏడాది కాలంలో మహిళలకు ఒక్క పథకమూ అందించలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో మహిళలను ఎంతగానో గౌరవించారు. ఇచ్చిన మాట ప్రకారం, చెప్పిన తేదీ నాటికి ఆసరా, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత ఇలా అనేక పథకాలు అందించారు.

– ఆరంగి కృష్ణవేణి, సత్యవరం, నరసన్నపేట

ఆర్థికంగా ఇబ్బందులు



ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఒక్క పథకమూ అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేసింది. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లు మహిళలకు ఆదరణ పెరిగింది. ఇంట్లో కూడా మహిళలను గౌరవించే వారు. పథకాలు అన్నీ మహిళల పేరునే ఇవ్వడంతో తలెత్తుకొని జీవించేవారు. ఇప్పుడా పరిస్థితిలేదు.

– నడిమింటి లక్ష్మి, ఎంపీటీసీ ఉర్లాం, నరసన్నపేట

ఇళ్ల పట్టాలు ఇచ్చేదెప్పుడు



ఇళ్లు లేని నిరుపేదలకు కొత్తగా పట్టాలు ఎప్పుడు అందిస్తారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలి. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. పేదలు గూడు కట్టుకునే భాగ్యం లభించలేదు. ఎన్నికల సమయంలో అర్హులకు పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఆ ఊసే లేదు.. మహిళలను మహరాణుల్లా చూస్తామన్నారు. కనీసం గూడు కట్టుకునేందుకు స్థలాలు అందిస్తే అదే చాలు.

– పాలక విజయ, బొడ్లపాడు, బూర్జ

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ


నరసన్నపేట: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య, నాయకులు

నరసన్నపేట: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా అమలు చేస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగానికి నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 4న వెన్నుపోటు దినం కార్యక్రమం చేపడుతున్నట్లు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ఉర్లాంలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, ఉర్లాం, యారబాడు సర్పంచ్‌లు పోలాకి నర్సింహమూర్తి, యాబాజి రమేష్, ఎంపీటీసీ పాపినాయుడు, పార్టీ నాయకులు చింతు రామారావు, బార్ల వేణు, నడిమింటి శాంతారావు, రాజశేఖర్, నడిమింటి శాంతారావు, పండి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కూటమి వెన్నుపోటు

సారవకోట: ఈ నెల 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. మండలంలోని అలుదు గ్రామంలో వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పానలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని కృష్ణచైతన్య ఆరోపించారు. వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు సాగిపల్లి దండాశి, ఇసై షణ్ముఖరావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, యాళ్ల శ్యామసుందరరావు, పల్లి కృష్ణారావు, బొంగు కొండయ్య, నిక్కు రాజశేఖర్, రావాడ శ్రీనివాసరావు, రావాడ భాస్కరరావు, కొండాల రాజు పాల్గొన్నారు.


సారవకోట: పోస్టర్ ఆవిష్కరిస్తున్న కృష్ణచైతన్య, నాయకులు

కూటమి వెన్నుపోటును ప్రజలకు వివరిద్దాం

పోలాకి: ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎలా వెన్నుపోటు పొడిచిందో ఈ నెల 4వ తేదీన వివరిస్తామని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం ఈదులవలస జంక్షన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. వెన్నుపోటుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ చింతు రాఘవరావు, మండల స్థాయి ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య, నాయకులు

కూటమిది నయవంచన పాలన


పోస్టర్‌ను ఆవిష్కరిస్తోన్న కృష్ణచైతన్య, నాయకులు

జలుమూరు: ఈ నెల 4వ తేదీన నియోజకవర్గం కేంద్రం నరసన్నపేటలో నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య కోరారు. సోమవారం కొమనాపల్లి జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమిది నయవంచన పాలన అనిఅన్నారు. పార్టీ శ్రేణులంతా వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షుడు దామ మన్మధరావు, అల్లాడ, చల్లవానిపేట సొసైటీల అధ్యక్షులు ఎం.శ్యామలరావు, ముసలినాయుడు, రాజప్పల నాయుడు, మండల విప్ పైడి విఠలరావు, కె.హరిప్రసాద్, బి.వి.రమణ, దొరబాబు, వెలమల అసిరినాయుడు, బగ్గు లక్ష్మణరావు, ధర్మాన రమణమూర్తి, నక్క అప్పలనాయుడు, పంగ పాపారావు, పి.విజయ్, కె.అయ్యప్ప, వాన రాజు, బోర రామకృష్ణ, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదలపై కక్ష సాధించడం తగదు


శ్యామలరావు

జలుమూరు: కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి, పేదలపై కక్ష సాధించేందుకే ఇంటింటికీ రేషన్ పంపిణీకి తూట్లు పొడిచిందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి మెజ్జాడ శ్యామలరావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్లు ఎంతో పారదర్శకంగా ఇంటింటికీ వెళ్లి నిత్యావసర సరుకులు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు డీలర్లు వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవాలని ఈ ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. ఒక పంచాయతీ పరిధిలో రెండు నుంచి ఎడు వరకు గ్రామాలు ఉంటాయని, ఆయా గ్రామాల ప్రజలు రెండు నుంచి ఐదు కిలో మీటర్ల దూరం ప్రతి నెలా వెళ్లాలన్నారు. సమయం, రవాణా ఖర్చులు, వ్యయప్రయాసాలతో కూడుకున్న పని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజా పంపిణీ వ్యవస్థ ఎంతో పారదర్శకంగా నడిచేదన్నారు. ఈ ప్రభుత్వంలో కేవలం కూటమి నాయకులకు మేలు చేసేందుకే ఈ పద్ధతి అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'వెన్నుపోటు దినం' విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న సాంబశివరావు

ఎల్.ఎన్.పేట: ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్న వెన్నుపోట దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుందన్నారు. చంద్రబాబుతో పాటు కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ఏడాదిగా ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్న చంద్రబాబు పాలనకు నిరసనగా బుధవారం చేపట్టనున్న వెన్నుపోటు దినం ఈ ప్రభుత్వానికి కళ్లు తెరిపించేలా అందరూ పాల్గొనాలన్నారు. పింఛన్లు పెంచామని చెప్పి అనేక మంది అర్హుల పింఛన్లు తొలగించారన్నారు. మహిళలకు ఇస్తామన్న నెలకు రూ.1500, తల్లికి వందనం, ఉచిత బస్ ప్రయాణం ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.

తరలిరావాలి..

హిరమండలం: ఏడాది కూటమి పాలనలో వైఫల్యాలే ఎక్కువని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ అన్నారు. సోమవారం వెన్నుపోటు దినం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిరమండలంలోని వైఎస్సార్ కూడలిలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 4వ తేదీ నాటికి కూటమి పాలనకు ఏడాది పూర్తవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంధవరపు వెంకట సురేష్, పార్టీ ఉపాధ్యక్షుడు వంగపల్లి చిన్నారావు, మాజీ జెడ్పీటీసీ లోలుగు లక్ష్మణరావు, ఎంపీటీసీ గంగాధర్, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, మీసాల రామారావు, చంచల రామకృష్ణ, నక్క ఆనందరావు, బండారు మన్మధరావు, రాడ లక్ష్మీనారాయణ, వారణాసి సింహాచలం, పతివాడ అప్పలనాయుడు, గోవిందరావు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రోడ్డు ఇలా.. నడిచేదెలా?

- జగనన్న కాలనీలో రహదారి దుస్థితి ఇలా
- పట్టించుకోని అధికారులు


బురదమయంగా ఉన్న పాత హిరమండలంలోని జగనన్న కాలనీ రహదారి


గ్రీవెన్స్‌లో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలంలోని చెత్త సంపద కేంద్రం సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో రోడ్డు దుస్థితి దారుణంగా ఉంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ లేఅవుట్ వేశారు. నిరుపేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 173 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో దాదాపు 50 మంది వరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. 10 కుటుంబాల వరకు గృహ ప్రవేశాలు చేశారు. అప్పట్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటి నిర్మాణ సామగ్రికి ధరల పెరిగాయి, నిర్మించిన వాటికి బిల్లులు చెల్లించకపోవడంతో ఎక్కడి నిర్మాణాలు అక్కడే నిలిచిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి బురదమయంగా మారింది. కాలనీలో ఉన్నవారు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. బురదలోనే వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. దీనిపై మండల అధికారులకు విన్నవించినా ఫలితం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారి, డ్రైనేజీలు నిర్మించాలని కోరుతున్నారు.

రహదారి నిర్మించాలి



జగనన్న కాలనీలో రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం. బురదలోనే రాకపోకలు సాగిస్తున్నాం. అధికారులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలి.

– నిమ్మల లత, జగనన్న కాలనీ, పాతహిరమండలం

పని చేయని వారికి మస్తర్లు

- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన వెంకటాపురం గ్రామస్తులు

జలుమూరు: మండలంలోని వెంకటాపురంలో తాత్కాలిక మేట్‌గా ఉన్న గొల్లంగి దుర్గాప్రసాద్‌పై ఎంపీడీఓ కె.అప్పలనాయుడుకు ఆ గ్రామానికి చెందిన వేతనదారులు సోమవారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఉపాధి పనికి వెళ్లని వారిపేరిట మస్తర్లు వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో క్షేత్ర సహాయకుడిగా పనిచేసిన వెంకటరమణపై పలు అభియోగాలు మోపి కక్షతో తొలగించారన్నారు. పని చేయకుండానే మస్తర్లు వేయడం, తనిఖీకి రాకుండా సంబంధిత అధికారులకు వేలాది రూపాయలు చెల్లిస్తున్నాడన్నారు. వీటికి సంబంధించిన ఐడీ నంబర్లు, చెల్లింపుల వివరాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటిపై పూర్తిస్థాయి విచారణ చేసి వాస్తవంగా పని చేస్తున్న ఉపాధి వేతనదారులకు న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదు చేసినవారిలో అన్నెపు నాగభూషణరావు, రమణమ్మ, కుంచి లింగమూర్తి, తదితరులు ఉన్నారు.

కుట్టు శిక్షణ ప్రారంభం

బూర్జ: మండలంలోని పెద్దపేట గ్రామ సచివాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం ప్రారంభించారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడి, మరికొందరికి ఉపాధి ఇచ్చేలా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలో 500 మంది మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలవలస పంచాయతీ పరిధిలోని మద్రిపాడు గ్రామస్తులు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎంపీడీఓ ఆర్.తిరుపతిరావు, తహసీల్దార్ వై.వి.పద్మావతి, ఏఓ ఎస్.శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ పి.విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలతో అధిక దిగుబడులు


క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

సరుబుజ్జిలి: ఖరీఫ్‌లో ముందస్తు ప్రణాళికలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త జ్యోతిబసు తెలిపారు. వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయశాఖ అధ్వర్యంలో మండలంలోని రొట్టవలసలో ఖరీఫ్ సన్నద్ధతపై రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విత్తనాలు, ఎరువులు, భూసారం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని సూచించారు. వ్యవసాయంతోపాటు అనుబంధరంగాలైన పశుపోషణ, కోళ్లు, చేపల పెంపకం, కూరగాయల సాగుతో అదనపు ఆదాయం చేకూరుతుందని శాస్త్రవేత్త బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బొడ్డేపల్లి పద్మనాభం, ఏఈఓ రాము, వ్యవసాయ అనుబంధరంగాల సహాయకులు పాల్గొన్నారు.